ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమ వారం 17, సెప్టెంబర్, 2012

పదిహేడవ సమావేశము, సంపుటము I, నంబరు. 1

నందననామ సం. నిజ భాద్రపద శు. 1-2

**MONDAY, THE 17TH SEPTEMBER, 2012**

**SEVENTEENTH SESSION, VOLUME I, NO.1**

**26 TH BHADRA, 1934 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,**

# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |

| | | |
|---|---|---|
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీ ఎస్. రామనరసింహం |
| | | శ్రీ టి. సత్యవేదకుమారి |
| | | శ్రీ ఎ. చంద్రభాగ |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## సోమవారం 17, సెప్టెంబర్, 2012

### అధికార నివేదిక

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
    1. సభాకార్యక్రమం.
        1. సాధారణ చర్చ .
        2. వాయిదా తీర్మానాల అనుమతి గురించి.
        3. సాధారణ చర్చ.
        4. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు.

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

## సోమవారం 17, సెప్టెంబర్, 2012

1. (సభాకార్యక్రమం)

(సభ ఉదయం 10.00 గం.లకు జాతీయ గీతాలాపనతో ప్రారంభమైంది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR. CHAIRMAN: Good Morning to all. Now, Question Hour.

I. సాధారణ చర్చ .

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : సార్, నేను ప్రివిలేజ్ మోషన్ ఇస్తున్నాను.

MR. CHAIRMAN: Privilege Motion cannot be raised on the Floor of the House. Let me not deviate from the procedure. If you submit to me, I will refer to the Committee. I am not allowing any thing. You are AICC General Secretary, you have to follow the House Rules.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడి : (అసెంబ్లీ నియోజక వర్గం ) సార్, ఇది పెద్దల సభ. According to the Rules of Procedure and Conduct of Business, Rule 172 says "A member may, with the consent of the Chairman, raise a question involving a breach of privilege either of a members or of the House or of a Committee thereof".

(ఈ దశలో టిఆర్‌యస్ సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు ... తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై శాసనమండలిలో వెంటనే తీర్మానం చేయాలి.. అని రాసి వున్న ప్ల కార్డును సభలో ప్రదర్శించారు.)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః సార్, ఎవరికైనా ఫీలింగ్స్ వుండవచ్చు, కాని వాటిని ఎక్స్‌ప్రెస్ చేసే పద్ధతి మంచిగా వుండాలి. సభా గౌరవం, సభ్యుల గౌరవం కాపాడవలసిన బాధ్యత మీమీద ఉంది సార్! దాడి వీరభద్రరావు గారు ఇక్కడ లీడర్ ఆఫ్ అపోజిషన్‌గా వుండి, రాష్ట్ర ముఖ్యమంత్రిని టెర్రరిస్టు కసబ్‌తో పోలుస్తారా?

MR. CHAIRMAN: Nothing will go on record.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, అది ఎడ్జర్న్‌మెంట్ మోషనా?

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః వాళ్లు రాష్ట్ర ముఖ్యమంత్రిని టెర్రరిస్టు కసబ్‌తో పోలుస్తున్నారు. నేను చాలా పద్ధతిగా చెబుతున్నాను. వాళ్లకు కోపం ఉండవచ్చు, కాని దాన్ని వ్యక్తీకరించే పద్ధతి సరిగా లేదు. The Leader of the Opposition cannot compare the Hon'ble Chief Minister with Kasab. సార్, వీరభద్రరావుగారు గౌరవ ప్రతిపక్ష నాయకులు . ఈ సభా మర్యాదలను కాపాడవలసిన బాధ్యత వారి మీద కూడా వుంది. సిపిఐ నాయకుడు నారాయణ గారు బయట గొర్రెల భాష , పందుల భాష మాట్లాడుతున్నారు. మంత్రులను బందిపోటు దొంగలతో పోలుస్తున్నారు. దీనికి వాళ్లంతా అపాలజీ చెప్పాలి. ఇది రికార్డులోకి వెళ్లాలి.

MR. CHAIRMAN: Nothing will go on record.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః సార్, ఇది పెద్దల సభ. Hon'ble Chief Minister is our elected leader. నేను ఒకటే మనవి చేస్తున్నాను. మీరు సభ్యుల రెస్క్యూకు రావాలి. ఈ పద్ధతిని చూసి ప్రజలు బయట నవ్వుతున్నారు. వార్తాపత్రికలలో హెడ్‌లైన్స్ కోసమే వాళ్లు ఆవిధంగా మాట్లాడుతున్నారు. ఇది చాలా అన్యాయం. కావాలంటే మేము కూడా వాళ్ల నాయకుని గురించి మాట్లాడగలం . యన్.టి.రామారావుగారి చావుకు కారకులెవరో కూడా చెబుతాం. ప్రజల చేత ఎన్నుకోబడిన ముఖ్యమంత్రి, మంత్రులను సిపిఐ నాయకుడు పందులు, బందిపోట్లతో పోల్చడం ఎంతవరకు సమంజసం? గౌరవ ప్రతిపక్ష నాయకులు సభలో వున్నారు, ఏదైనా విషయముంటే మాట్లాడవచ్చు. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారిని కసబ్‌తో పోల్చడం అన్యాయం .

(అంతరాయం )

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి – రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి, వాటి గురించి మాట్లాడకుండా ఇతర విషయాల గురించి ఎందుకు మాట్లాడుతున్నారు, ఏవిధంగా పొంగులేటి సుధాకర్ రెడ్డిని అనుమతించారని ఛైర్మన్‌తో వాగ్వాదానికి దిగారు.)

MR. CHAIRMAN: I have not permitted anybody. Please, take your seats. Nothing will go on record. I have not given mike to anybody. Please, go and resume your seats.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః కసబ్‌కు సుప్రీంకోర్టు ఉరి శిక్ష విధించింది. అటువంటి వ్యక్తితో గౌరవ ముఖ్యమంత్రి గారిని పోలుస్తున్నారు, ఇది చాలా దారుణం . ఆయన సభలో ఒక ప్రతిపక్ష నాయకుడిగా ఉంటూ ఆవిధంగా మాట్లాడడం ఎంత వరకు సమంజసం? ఎవరైనా మాట్లాడుతున్నపుడు భాష మీద నియంత్రణ కోల్పోవద్దు .

(ఈ దశలో వెల్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు "ప్రజాద్రోహి కిరణ్ కుమార్ రెడ్డిని ఉరి తీయాలి" అంటూ పదే పదే నినాదాలివ్వసాగారు.)

(టి.ఆర్.ఎస్ సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు "జై తెలంగాణా "అంటూ వెల్ లోకి వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః గౌరవ ముఖ్యమంత్రిగారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రతిపక్ష నాయకులు క్షమాపణ చెప్పాలి.

MR. CHAIRMAN: Now, the House is adjourned for 20 minutes.

(Then, the House adjourned at 10.12 a.m.)

ఉ. 11.00

( After Break the House Re-assembled at 11-04 A.M.)
(The Hon'ble Chairman in the Chair)

(సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, చేరుపల్లి సీతారాములు, జల్లి విల్సన్ తదితరులు వాయిదా తీర్మానాలను చేపట్టవలసిందిగా తమ తమ స్థానాలలో లేచినిలబడి ఛైర్‌ను కోరసాగారు.)

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, ఆ విధమెన భాషా ప్రయోగం మంచిది కాదు. దయచేసి దీనిపై మీరు ఒక రూలింగ్ ఇవ్వాలి.

II. వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

CHAIRMAN: Now, I will take up Adjournment Motions. Today, I have received seven Adjournment Motion Notices.

The first adjournment motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu & others regarding need to roll back the increased prices of diesel and LPG cylinders by

the Union Government and to demand the State Government to waive the taxes on diesel and LPG has been disallowed.

The second adjournment motion notice given by Sri Jalli Wilson Garu & others regarding need to discuss about the increase in prices of diesel, Limitation of six LPG Cylinders to each Family and also to discuss on FDI has been disallowed.

The third adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding need to discuss about hike in diesel prices limitation of LPG cylinders and allowing foreign direct investors in Indian Markets, has been disallowed.

The fourth adjournment motion notice given by Sri Naradasu Laxman Rao Garu, regarding need to adopt a resolution in the Legislative Council for separate Telangana State, has been disallowed.

The fifth adjournment motion notice given by Sri Syed Altaf Hyder Razvi Garu and others regarding need to discuss about the full fee reimbursement scheme on saturation basis for minority and BC/EBC students for admissions into engineering colleges in the State, has been disallowed.

The sixth adjournment motion notice given by Sri Kaplavai Dileep Kumar Garu regarding need to discuss about the violation of protocol to the members of Legislative Council in inviting them to the meeting on social justice and Telangana in Jubilee hall on 9-9-2012, has been disallowed.

The seventh and the last adjournment motion notice given by Sri M.V.S. Sarma regarding need to discuss about the hike in the diesel prices and limitation on LPG Cylinders, has also been disallowed.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులనుండి సభకు అంతరాయం)

III. సాధారణ చర్చ.

శ్రీ సి. రామచంద్రయ్య (అసెంబ్లీ నియోజక వర్గం ) ః సార్, పార్లమెంటరీ వ్యవస్థలో ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకులు, తదితరులు ఉంటారు. They are all considered as individuals. మనం రాజకీయంగా డిఫర్ అవుతూ ఉంటాము. But, we should be set an example to the society, since we have been elected as leaders. మన ప్రవర్తన వేరేవారిని .....

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతున్నారు, చర్చ ప్రారంభించారా ?

శ్రీ సి. రామచంద్రయ్యః లేదు, నేను చర్చించడం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావుః ఎందుకంటే క్వశ్చన్ అవర్ జరగలేదు. అధ్యక్షా, గతంలో డా. వై.యస్. రాజశేఖరరెడ్డి గారు ఉన్నప్పుడు కూడా ఈ విధంగా మాట్లాడేటప్పుడు తమరి అనుమతి తీసుకుని మాట్లాడేవారు.

శ్రీ సి. రామచంద్రయ్యః నేను అధ్యక్షులవారి అనుమతి తీసుకునే మాట్లాడుతున్నాను. I am on my legs with your permission. Without your permission I am not talking Sir.

శ్రీ దాడి వీరభద్రరావు (స్థానిక సంస్థలు ) ః అలా అయితే, వాయిదా తీర్మానంపై చర్చించండి. మేము చర్చకు సిద్ధంగా ఉన్నాము. అధ్యక్షా, మీరు వారికి అనుమతి ఇచ్చారా, లేదా?

Sri C . RAMACHANDRAIAH: People are observing us. Let us run the august House on smooth lines.

MR CHAIRMAN: I have got your point. Please, sit down.

Sri C . RAMACHANDRAIAH: This type of behaviour...

శ్రీ దాడి వీరభద్రరావు ః మేము కూడా అదే కోరుతున్నాము. ప్రధానమంత్రిగారి మీద కూడా ఒక పత్రిక వ్రాసింది.' పనికి రాని ముఖ్యమంత్రి' అని సాక్షాత్తు ఒక రాష్ట్ర మంత్రి అన్నారు.

శ్రీ సి. రామచంద్రయ్యః ఎక్కడో జరిగిన సంఘటనలు మనం ఇక్కడ ఉదాహరణగా పెట్టుకోలేము కదా! ఇది పెద్దల సభ. Let the people know. Please, give a message to the people, since it is an elders House.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు (స్థానిక సంస్థలు ) ః మేము చేసినటువంటి వ్యాఖ్యలమీద చర్చను అనౌన్స్ చేయండి. మేము చర్చకు సిద్ధంగా ఉన్నాము. మేము చేసిన వ్యాఖ్యలపై మీకు అభ్యంతరముంటే సభలో చర్చించవలసిందే. దయచేసి మాకు మైక్ ఇవ్వండి.

శ్రీ సి. రామచంద్రయ్యః అధ్యక్షా, నేను గౌరవ ప్రధాన ప్రతిపక్షనాయకులను కించపరచి మాట్లాడడం లేదు. గౌరవంగానే మాట్లాడుతున్నాను. పూర్తిగా వినకుండానే అభ్యంతరం చెబితే ఎలా? నేను చర్చ చేయడం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావుః మేము చర్చకు సిద్ధంగా ఉన్నాము. We are prepared.

మిస్టర్ ఛైర్మన్ః దయచేసి అందరూ కూర్చోండి. ఇది పెద్దల సభ. ఇక్కడ మనకు ఇచ్చి, పుచ్చుకునే సాంప్రదాయం ఉండాలి. ప్రత్యేకించి ఇక్కడ మనం మాట్లాడే ప్రతి మాట, నడవడిక వంటివి అన్నీ ప్రజలు గమనిస్తూ ఉంటారు. మనం వారికి ఆదర్శప్రాయంగా ఉండాలి. ఏదైనా పొరపాటు జరిగినప్పుడు మనం సర్దుకోవాలి. ఆ విధంగా సర్దుకున్నప్పుడు మన పరపతి మరింత పెరుగుతుంది. It will enhance our image. ఒక్కోసారి ఎమోషనల్‌గా కొన్ని పొరపాట్లు జరుగుతాయి, వాటిని మనం

సరిచేసుకోవాలి. అదే విషయాన్ని గౌరవ మంత్రివర్యులు శ్రీ సి. రామచంద్రయ్య గారు చెబుతున్నారు. మనం ఆదర్శ ప్రాయంగా ఉన్నప్పుడే బయట ప్రపంచం మనల్ని చూసి నేర్చుకుంటుంది – అనే ఉద్దేశ్యంతో వారు చెబుతున్నారు.

ఉ.11.10

Democracy should be promoted. Where the democracy is there, we should not become the mockery of the democracy. We should not encourage the mockery of the democracy. మీరు యిచ్చిన కాగితాలన్నీ నేను చూశాను. After seeing them, on merits, I will refer it to the Committee of Privileges. Now, I am not allowing any discussion on this subject.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇక్కడ రూల్స్‌ను కూడా అబ్జర్వ్ చేయాలి. తరువాత, ప్రతిపక్షాల నోరు మూసేసి, సభ బయట జరిగినటువంటి విషయం, సభ బయట మేము ఏమి మాట్లాడినా సరే దానిని ఇక్కడ క్వొశ్చన్ చేసి ప్రివిలేజ్ మోషన్ క్రింద మమ్మల్ని బెదిరించడానికి ప్రయత్నం చేస్తే మాత్రం, ఇది ప్రజాస్వామ్యం కాదు, ఇది ప్రజాస్వామ్యం కాదు సర్. ప్రజా ద్రోహి అయినటువంటి కిరణ్ కుమార్ రెడ్డిని కసబ్‌తోపాటు ఉరి తీయాలని మరోసారి నేను చెబుతున్నాను, మరోసారి చెబుతున్నాను.

(అంతరాయం)

(సర్వశ్రీ మహ్మద్ జాని, పొంగులేటి సుధాకరరెడ్డి, ఎం.రంగారెడ్డి, బి.చంగల్ రాయుడు, పీరుకట్ల విశ్వ ప్రసాదరావు, ఎం.సుధాకర్ బాబు, కొంపల్లి యాదవరెడ్డి, కనుకుల జనార్ధన్ రెడ్డి, ఆర్.పద్మరాజు, డి.వి. సూర్యనారాయణ రాజు, ఎస్. ఇంద్రసేన్ రెడ్డి తదితర అధికారపార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి, "ఎల్.ఒ.పి ని సభ నుంచి సస్పెండ్ చేయాలని" నినాదాలు చేయసాగారు.)

(తీవ్ర అంతరాయం)

CHAIRMAN: Now, the House is adjourned for thirty minutes.
(Then the House adjourned at 11.14 a.m.)

మ. 1.40

**(AFTER BREAK, THE HOUSE REASSEMBLED AT 1.45 P.M.)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

చైర్మన్ ః ఉదయం జరిగినటువంటి సంఘటనపైన గౌరవనీయ సభ్యులతో, మరియు ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడడం జరిగింది. లీడర్ ఆఫ్ ది హౌజ్ కూడా ఉన్నారు. అందరు కూడా మనస్సు విప్పి సుహృద్భావంతో మాట్లాడడం జరిగింది. దీనిపైన గౌరవనీయ సభ్యుల, ఫ్లోర్ లీడర్స్ మధ్యన ఒక ఏకాభిప్రాయం వచ్చింది కాబట్టి ఇంకా ఎలాంటి చర్చ అవసరం లేదు. Morning's incident is a most unpleasant and warranted also. దానికి అందరూ కూడా విచారించడం జరిగింది. దానిపైన ముందు, ముందు ఈ హౌజ్‌లో చర్చ అనవసరం. నాకు వచ్చినటువంటి ప్రివిలేజ్ మోషన్ పేపర్స్ కూడా రెఫర్ చేసి తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

SRI C. RAMACHANDRAIAH: We have agreed that Hon'ble Leader of the Opposition will express his regret for the entire incident. Let him be given a chance to say it.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ఉదయం జరిగిన దానిని మళ్లీ ప్రస్తావించడం నాకు ఇష్టం లేదు. ఎప్పుడూ కూడా సభ సవ్యంగా జరగాలని కోరుకునే వారము, ఆవిధంగా గత ఐదు సంవత్సరముల నుండి ఎప్పుడూ సహకరిస్తున్నాము. ఏది ఏమయినప్పటికీ, ఈ రోజు ఉదయం జరిగిన సంఘటన యాదృచ్ఛికంగా జరిగింది తప్ప, కావాలని జరిగింది కాదు. ఇది చాలా విచారకరమైనటువంటి విషయం అని తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇటువంటి సంఘటనలు జరుగకూడదని నేను ఆశిస్తున్నాను.

MR. CHAIRMAN: Item No.I - All the questions are postponed. Item No.II - All the papers are deemed to have been laid on the Table:

## 2. PAPERS LAID ON THE TABLE

1. A copy of the Andhra Pradesh Education (Amendment) Ordinance, 2012 (A.P. Ordinance No.4 of 2012), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Jawaharlal Nehru Technological Universities (Amendment) Ordinance, 2012 (A.P. Ordinance No.5 of 2012), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

Item No.III - A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 16th September, 2012 is deemed to have been placed on the table of the House.

శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు (మంథని ) ః అధ్యక్షా, ఇప్పటికే 1.45 గంటలు అవుతోంది, with your permission, we will take up the short discussion tomorrow.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) ః అధ్యక్షా, షార్ట్ డిస్కషన్‌కు సంబంధించిన పేపర్స్ ఎందుకు సర్క్యులేట్ చేయలేదు?

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః అధ్యక్షా, ఇంతకుముందే లెజిస్లేచర్ మంత్రి గారు చెప్పినట్టు, ఉదయం జరిగినటువంటి డిస్కషన్ వేరే రకంగా పోయి, హౌజ్ కూడా అంతా డిస్టర్బ్ మూడ్‌లో ఉంది కాబట్టి, దయచేసి తమరు ఆమోదించి, ఈరోజుకు సభను వాయిదా వేసి, కరువుపైనున్న చర్చను రేపు తీసుకుంటే బాగుంటుందని మా అందరి అభిప్రాయం కూడా.

మ.1.50

శ్రీ టి.జి.వి కృష్ణారెడ్డి ః సభలో గౌరవ మర్యాదలు పాటించాలని, ఒక ముఖ్యమంత్రిగారిని........

MR. CHAIRMAN: Krishna Reddy Garu, please take your seat. Nothing will go on record. Please take your seat.. లీడర్ ఆఫ్ ది హౌజ్ మాట్లాడారు.

(అంతరాయం)

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః స్టేట్‌మెంట్ సర్క్యులేట్ చేయమనండి.

MR. CHAIRMAN: I direct the office to circulate the Policy Note on drought. The subject will be taken-up tomorrow.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః కరువుకు సంబంధించిన పూర్తివివరాలతో కూడిన నోట్‌ను కూడా రేపు సర్క్యులేట్ చేయడం జరుగుతుంది.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు ః ఈ రోజు తెలంగాణా.....

MR. CHAIRMAN: Chandrasekhar Rao garu, please take your seat.

The policy note on drought will be circulated in the early hours of tomorrow and we will continue the short discussion on drought situation in the State tomorrow. The

mood of the House is very wide and that is why we are able to meet here in a cordial atmosphere. Everything is alright. I thank you Leader of the House, Leader of the Opposition and every Member of the House. The credit goes to the entire House. This House today established the name of the Elders House/Upper House.

Now, the House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(Then the House adjourned at 01:51 P.M., to meet again at 10.00 A.M.,
On Tuesday, the 18th September, 2012)